సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

పెండింగ్ పనుల పూర్తికి నిధులు కేటాయించాలి

● సీపీఐ జిల్లా కార్యదర్శి శ్రీరాములు

యాదగిరిగుట్ట, డిసెంబర్ 22 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కోరారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఆలయ అధికారులు కోర్టు నుంచి తీసుకొచ్చిన 888 జీఓను రద్దు చేయాలని, దేవస్థాన ఉద్యోగులు హైదరాబాద్ నుంచి వచ్చి విధులు నిర్వర్తిస్తున్నారని వారికి 888 జీఓ పనిచేయదన్నారు. ఆలయ ఈఓ ఒక్కరే రాజీనామా చేయడం సబబుకాదని, వైటీడీఏ చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్ అందరూ కలిసి రాజీనామా చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, జిల్లా సమితి సభ్యుడు బబ్బూరి శ్రీధర్, మండల కార్యదర్శి కల్లెపల్లి మహేందర్, గోరెటి రాములు పాల్గొన్నారు.

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు

విద్యారంగాన్ని పరిరక్షించాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజు

భువనగిరి అర్బన్, డిసెంబర్ 22 : దేశంలో విద్యారంగాన్ని పరిరక్షించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం పట్టణంలో 'చలో పార్లమెంట్ ముట్టడి' వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. విద్యార్థుల పాఠ్యపుస్తకాల్లో మతోన్మాద భావజాలాలను జోప్పిస్తూ విద్యారంగాన్ని కాషాయీకరణ చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలరిషిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణాధ్యక్షుడు ఈర్ల రాహుల్, రమణ, యశ్వంత్, అజయ్, సిద్ధు, మల్లికార్జున్, అభిషేక్ సోహెల్ పాల్గొన్నారు.

భీమలింగం కత్వా గండ్లను పూడ్చాలి

● మండల సర్వసభ్య సమావేశంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల డిమాండ్

వలిగొండ, డిసెంబర్ 22 : మండలంలోని భీమలింగం కత్వావాకు పడిన గండ్లను పూడ్చి చివరి ఆయకట్టుకు సాగు నీరందించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ ఎంపీటీసీలు సామ రాంరెడ్డి, తుమ్మల వెంకట్‌రెడ్డి, మోటె నర్సింహ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో వారు మాట్లాడారు. సంగెం గ్రామం వద్ద మూసీ నదిపై నిర్మించిన భీమలింగం కత్వా, కాల్వకు పడ్డ గండ్లను నీటి పారుదల శాఖ అధికారులు వెంటనే పూడ్చి వేయించి చివరి ఆయకట్టు రైతులకు సాగునీరందించాలని, గ్రామాల్లోని అంతర్గత రోడ్లను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం అధికారులు శాఖల వారీగా నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో జడ్పీటీసీ వాకిటి పద్మఅనంతరెడ్డి, వైస్ ఎంపీపీ బాతరాజు ఉమాబాలనర్సింహ, ఎంపీడీఓ గీతారెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ రమేశ్‌రాజ్

సమన్వయంతో సమస్యలు పరిష్కరించాలి

● ఎంపీపీ సుధాకర్‌గౌడ్

బీబీనగర్, డిసెంబర్ 22 : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ సమస్యలు పరిష్కరించాలని ఎంపీపీ ఎర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం బీబీనగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. సమావేశంలో ఎంపీడీఓ శ్రీవాణి పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సుధాకర్‌గౌడ్

అక్బరుద్దీన్ ఓవైసీ క్షమాపణ చెప్పాలి

● కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్

భువనగిరి అర్బన్, డిసెంబర్ 22 : ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ అసెంబ్లీలో దళిత ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణపై అనుచిత వ్యాఖ్యలు చేశారని, వెంటనే దళిత జాతికి క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు దర్గాయి హరిప్రసాద్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన నిరసనలో ఆయన మాట్లాడారు. నూతనంగా శాసనసభకు వచ్చిన కవ్వంపల్లి సత్యనారాయణను బచ్చా అని సంబోధిస్తూ అవమానపరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ, నాగారం శంకర్, బాలరాజ్, రాజు, శివకుమార్, చిన్నా, నాగరాజు, ప్రకాశ్ పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న నేతాజీ యువజన సంఘం సభ్యులు

ఆర్థిక సాయం

భూదాన్‌పోచంపల్లి, డిసెంబర్ 22 : పట్టణంలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన విద్యార్థిని వై.అక్షిత జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపిక కావడంతో ఖర్చుల నిమిత్తం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రూ.10వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం ఉపాధ్యక్షుడు తడక గౌరీశంకర్, మక్తాల వెంకటేశం, ప్రధాన కార్యదర్శి గునిగంటి రమేశ్‌గౌడ్, సభ్యులు గునిగంటి వెంకటేశ్, ముప్పిడి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు రాజారెడ్డి , పీడీ భావన పాల్గొన్నారు.

పీవీ రావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మాల మహానాడు నాయకులు

పీవీ రావుకు నివాళి

వలిగొండ, డిసెంబర్ 22 : మండల కేంద్రంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళితుల ఐక్యతకు కృషి చేసిన పీవీ రావు 18 వ వర్ధంతిని మండల మాల మహానాడు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ రావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళుర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రదాన కార్యదర్శి మామిండ్ల రత్నయ్య, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు పెరుమాండ్ల యాదగిరి, ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు పల్లెర్ల రాంచంద్రం, రాపోలు పవన్‌కుమార్, జక్క రాజు, ఈసం రాజు, బందెల దేవదాస్, జక్క స్వామి, కుసంగి రమేశ్ పాల్గొన్నారు.

విజ్ఞాన ప్రదర్శనలతో నైపుణ్యం వెలికితీత

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

భువనగిరి అర్బన్, డిసెంబర్ 22 : విజ్ఞాన ప్రదర్శనలతో విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికితీయవచ్చని ఎంపీపీ నరాల నిర్మలావెంకటస్వామి అన్నారు. మండలంలోని వడపర్తి సమీపంలో గల ఎస్ఆర్ పాఠశాలలో శుక్రవారం గణిత దినోత్సవం, శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ ప్రదర్శనతో విద్యార్థుల్లో మోథో శక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు మంచి సందేశాన్ని ఇచ్చాయని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎంపీటీసీ ఉడుత శారదాఆంజనేయులు, ఉప సర్పంచ్ బొబ్బిలి మనమ్మ, ప్రిన్సిపాల్ శ్రీరాములు, డైరెక్టర్లు శ్రీశైలం, రాజకుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామన్నపేట: ఎన్నారం హైస్కూల్‌లో గణిత మేళాలో పాల్గొన్న విద్యార్థులు

ఆలేరు రూరల్, డిసెంబర్ 22 : ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాసరామానుజ జయంతిని పురస్కరించుకోని శుక్రవారం మండలంలోని కొలనుపాక జడ్పీహెచ్ఎస్‌లో జాతీయ గణిత దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. రామానుజన్ చిత్రంపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు రామచంద్రయ్య, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌నాయక్, రేష్మ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలంలోని బ్రిలియంట్ పాఠశాలలో గణిత దినోత్సవం జరుపుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ పావనీకోటేశ్వరి, ఉపాధ్యాయులు యాదగిరి, సూర్య, రజిత, వైష్ణవి, విజయ, నాగరాణి, మమత, లావణ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డైరెక్టర్ వంగూరి పాండు, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథ్, ఇన్‌చార్జి స్వాతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలోని కస్తూర్బా గణిత దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు భాగ్యలక్ష్మి, సంధ్యారాణి, కవిత, అంజలి, కౌసల్య, నవనీత, జ్యోతి పాల్గొన్నారు.

చౌటుప్పల్ : కేజీబీవీలో గణిత దినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులు

రామన్నపేట : మండలంలోని వివిధ గ్రామాల్లో శ్రీనివాస రామనుజం చిత్రపటం వద్ద నివాళులర్పించారు. విద్యార్థులు గణిత ప్రయాగాలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. వివేకానంద హైస్కూల్‌లో ప్రీ ప్రైమరీ విద్యార్థులకు ఫ్రూట్ కార్నివాల్ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు నగేశ్, కరస్పాండెంట్ తిరుగుల మల్లికార్జున్, ఉపాధ్యాయులు అరుణ, విజయ, నర్సిరెడ్డి, శేఖర్, జ్యోతి, మల్లేశం, స్వామి, అస్మా పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణంలోని కేజీబీవీ, ట్రినీటీ, కృష్ణవేణి, చందన పాఠశాలలో గణిత దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ఆలేరు రూరల్ : కొలనుపాకలో శ్రీనివాసరామానుజన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో గణిత ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులు

గుండాల : కస్తూర్బా పాఠశాలలో రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎస్ఓ విజయలక్ష్మి